'భగీరథ' పైపులకు మరమ్మతులు

'నమస్తే' కథనాలకు స్పందన

బయ్యారం: మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

బయ్యారం/దంతాలపల్లి, మే 22: మిషన్ భగీరథ పైపులకు అధికారులు మరమ్మతులు చేయించి నీటి వృధాను అరికట్టారు. బయ్యారం శివారులోని రంగాపురం ముత్యాలమ్మ గుడి వద్ద భగీరథ చెక్ వాల్ లీకైన విషయంపై 'నమస్తే తెలంగాణ'లో బుధవారం కథనం ప్రచురితమైంది. గ్రిడ్ ఏఈ వేణుగోపాల్ స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేయించారు. మండలంలోని అన్ని చెక్‌వాళ్లను పరిశీలించి లీక్ కాకుండా పరిశీలిస్తామని తెలిపారు. దంతాలపల్లి మండలం వాల్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని సింగితండాకు వెళ్లే మిషన్ భగీరథ పైపులైన్ లీకై నీరు వృథాగా పోతుండగా 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనంపై భగీరథ ఏఈ రాకేశ్ పర్యవేక్షణలో బుధవారం జేసీబీతో తవ్వించి పైపులను బయటకు తీసి మరమ్మతులు చేశారు.

డీఈవో వేధింపులపై ఆర్జేడీ విచారణ

ఆర్జేడీ సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, మే 22 : జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అటెండర్ పార్వతిపై డీఈవో రామారావు వేధింపుల ఆరోపణలపై బుధవారం వరంగల్ ఆర్జేడీ సత్యనారాయణ డీఈవో ఆఫీస్‌లో విచారణ చేశారు. ఆఫీస్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులతో డీఈవో ప్రవర్తనపై ఆరాతీశారు. ఉద్యోగులు, సిబ్బందితో మాట్లాడి ఇబ్బందులను తెలుసుకున్నట్లు సమాచారం నివేదికను రాష్ట్ర ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. కాగా, కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న గిరిజన ఉద్యోగులను అవమానిస్తున్న డీఈవోను సస్పెండ్ చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రమేశ్ డిమాండ్ చేశారు. బుధవారం డీఈవో ఆఫీస్‌కు విచారణకు వచ్చిన ఆర్జేడీకి వినతిపత్రం అందజేశారు. అటెండర్ పార్వతిపై కక్షపూరితంగా వ్యవహరించి, జాబ్ నుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. బాలాజీ, హతిరాంనాయక్ పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతం చేయాలి

గార్ల, మే 22: అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతం చేయాలని డీఈవో రామారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పనులను ఆ యన పరిశీలించి మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులు సహకరించి జూన్ 12 వరకు పూర్తి చేయాలన్నారు. పాఠశాల ప నులు వీడియోలు, ఫొటోలు ఎప్పటికప్పుడు భద్రపరచాలన్నారు. ఏ ఎంవో శ్రీరాములు,ఎంఈవో పూల్‌చంద్‌పాల్గొన్నారు.

నేడు మరిపెడకు హరీశ్‌రావు రాక

మరిపెడ, మే 22: శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో గురువారం సాయంత్రం మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు డోర్నకల్ నియోజకవర్గ కేంద్రమైన మరిపెడకు రానున్నట్లు జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ నవీన్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు హాజరుకావాలని కోరారు. సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

మొక్కల సంరక్షణపై దృష్టి సారించాలి

చిన్నగూడూరు, మే 22: మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీవో యాకయ్య అన్నారు. మండలంలోని పగిడిపల్లి, గూడరాజుపల్లిలో ఏర్పాటు చేసిన నర్సరీ, పల్లె ప్రకృతి వనం, శ్మశానవాటికను బుధవారం ఆ యన పరిశీలించారు.

పలు రైళ్లు రద్దు

డోర్నకల్: నాన్ ఇంటర్ లాకింగ్ పనుల్లో భాగంగా పలు రైళ్లను రద్దు చేసినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైలు నంబర్ 07278/ 0797 9 భద్రాచలం రోడ్డు-విజయవాడ, విజయవాడ-భద్రాచలం రోడ్డురైళ్లను ఈ నెల 27 నుంచి జూన్ 30 వరకు తాత్కాలికంగా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. పనుల్లో భాగంగా సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ రైలునుతాత్కాలికంగా కొన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఎత్తేసినట్లు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యానమందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **జినక అరుణ** W/o : **ఇద్దయ్య, వయస్సు** : 47సం॥లు, వృత్తి : గృహిణి, **నివాసం** : సీతారాంపురం గ్రామం, మరిపెడ బంగ్లా మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయిం చుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: మున్సిపాలిటీ మరిపెడ, మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్ సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి అధికార పరిధిలోగల మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని డోర్ నెం. 5-4-48 లోని ఆర్‌సిసి కప్పు నిర్మిత గృహ విస్తీర్ణము : 500-34 చ॥ఫీ॥ గృహముతో సహా ఖాళీ స్థల విస్తీర్ణము : 86-22 చ॥గ॥ సమము : 72-09 చ॥మీ॥లు, **డాక్యుమెంట్ నెం. 10993/2023,** (Assessment No. 2074 మరియు PTIN No. 1214102074) గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : మున్సిపాలిటీ రోడ్డు, **పడమర:** సోమారపు పద్మ గారి గృహము,**ఉత్తరం** : జినుక ముత్తయ్య గారి గృహము, **దక్షిణము** : జినుక ముత్తయ్య గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

విద్యావంతుడు రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

- ప్రశ్నించే గొంతుక, బ్లాక్‌మెయిలర్ మధ్య ఈ ఎన్నిక
- సన్నాలకే బోనస్ అన్న సన్నాసులకు బుద్ధి చెప్పాలి
- మహబూబాబాద్‌ను జిల్లా చేసిన కేసీఆర్
- ఓటు అడిగే హక్కు బీజేపీకి లేదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్
- మానుకోటలో ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశం
- హాజరైన మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు జాన్సన్ నాయక్, అనిల్‌జాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న సత్యవతిరాథోడ్

సమావేశంలో మాట్లాడుతున్న జాన్సన్‌నాయక్, చిత్రంలో అనిల్ జాదవ్

మహబూబాబాద్, మే 22: రాష్ట్రంలో అబద్ధాల కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కేం ద్రంలోని ఇల్లందు రోడ్డు ఆర్తి గార్డెన్‌లో మహబూబాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్, డోర్నకల్ అసెంబ్లీ ఇన్‌చార్జి అనిల్‌జాదవ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డితో కలిసి పట్టణ అధ్యక్షుడు గద్దె రవి అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ రాకేశ్‌రెడ్డి పదో తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రథమ స్థానంలో నిలిచి, బిట్స్ పిలానీలో చదివి గోల్డ్‌మెడల్ సాధించారని, మానుకోట మండలం ఈదుల పూసపల్లి అల్లుడని తెలిపారు. ఈ ఉప ఎన్నిక ప్రశ్నించే గొంతుక వర్సెస్ చీటర్, బ్లాక్‌మెయిలర్ మధ్య జరుగుతోందని, మానుకోట పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కేసీఆర్ మానుకోటను జిల్లా చేశారని తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించి, బయ్యా రం ఉక్కు ఫ్యాక్టరీని ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేసిన బీజేపీకి ఓటు అడిగే హక్కులేదన్నారు. రాకేశ్‌రెడ్డిని గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జిల్లా కార్యాలయాల ప్రారంభోత్సవంలో మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ప్రతి గ్రామానికి రూ.10లక్షలు, మహబూబాబాద్ మున్సిపాలిటీకి రూ.50 కోట్లు, మరిపెడ, డోర్నకల్‌లకు రూ.25కోట్ల చొప్పున నిధులను కేసీఆర్ మంజూరు చేయగా, రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే ఆ నిధులను వెనక్కి పోయాయని తెలిపారు. నిధులు తేలేని మహబూబాబాద్, డోర్నకల్ ఎమ్మెల్యేలు ఉండడం ఇక్కడి ప్రజల దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని అధికారంలోకి వచ్చాక సన్నాలకు మాత్రమే ఇస్తామనే సన్నాసులకు ఓట్లతో బుద్ధి చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల మహబూబాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక లేకపోతే మన హక్కులు సాధించుకోలేమని అన్నారు. మేధావి, ప్రజాస్వామ్యంపై పట్టున్న నాయకుడు రాకేశ్‌రెడ్డిని శాసనమండలికి పంపి రాష్ట్రంలో ప్రతిపక్షం తరపున గొంతు విప్పి పట్టభద్రులు, ఉద్యోగులకు హక్కుల కోసం కొట్లాడేలా చేయాలన్నారు. రాకేశ్‌రెడ్డికి మొద టి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల డోర్నకల్ అసెంబ్లీ ఇన్‌చార్జి, బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి అమెరికాలో ఉద్యో గం చేసే అవకాశం ఉన్నా.. ప్రజలకు సేవ చే యాలనే లక్ష్యంతో ఉన్న రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను కోరారు. మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రులు, ఉద్యోగుల ఉద్యోగాల భద్రతకు కృషి చేస్తారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, 23వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవీ రఘు, కిరణ్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న గ్రాడ్యుయేట్స్

బ్లాక్ మెయిలర్ మల్లన్నను ఓడించాలి

- చీటర్‌కు, విద్యావంతుడికి మధ్య పోటీ
- రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ మంత్రి దయాకర్‌రావు



తొర్రూరు: సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, మే 22: సోషల్‌మీడియాను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా సంపాదించిన బ్లాక్‌మెయిలర్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను చిత్తుగా ఓడించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. తొర్రూరులోని పీఎస్ఆర్ స్కూల్ ఆవరణలో గురువారం మధ్యాహ్నం 2గంటలకు పాలకుర్తి నియోజకవర్గ పట్టభద్రుల, బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి వస్తున్నందున బుధవారం తొర్రూరు బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మీడియా స్వేచ్ఛను బ్లాక్‌మెయిల్‌కు వినియోగించుకుని అడ్డగోలుగా అక్రమాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ నిరాధార కథనాలతో రూ.కోట్లు దండుకుని రాజకీయంలోకి వచ్చిన మల్లన్నను కాంగ్రెస్ పెంచి పోషిస్తున్న తీరు ఆ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు అద్దం పడుతోందన్నారు. ఇప్పటికే మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చీటర్ మల్లన్నకు టిక్కెట్ ఇచ్చి తన నైజాన్ని బయటపెట్టుకుందని మండిపడ్డారు. ఉన్నత విద్య చదివి, ఉత్తమ లక్షణాలు గల, ప్రజల పక్షాన పోరాడే సామర్థ్యం ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి గ్రాడ్యుయేట్లందరూ అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నిక ఒక విద్యావంతునికి, బ్లాక్ మెయిలర్‌కు మధ్య జరుగుతున్నదని అభివర్ణించారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్ రాకేశ్‌రెడ్డికి ఓటు వేసి మంచి తనానికి బాసటగా నిలువాలని కోరారు. గురువారం జరిగే సమావేశానికి పెద్ద సంఖ్యలో ఓటర్లు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మెట్టు శ్రీనివాస్, పసిమర్తి సీతారాములు, డాక్టర్ పి.సోమేశ్వర్‌రావు, జడ్పీటీసీ శ్రీనివాస్, గాంధీనాయక్, ఎన్నమనేని శ్రీనివాసరావు, ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్, జంపా, రాయిశెట్టి వెంకన్న, ఎస్‌కే అంకూస్ పాల్గొన్నారు.

మోసపోయి.. గోసపడొద్దు

- మల్లన్నను గెలిపిస్తే ప్రజాస్వామ్యానికి చేటు
- రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి.. గోసపడొద్దని, బ్లాక్‌మెయిలర్ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కావాలో.. ఉన్నత విద్యావంతుడు రాకేశ్‌రెడ్డి కావాలో నిర్ణయించుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నా రు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకులు, పట్టభద్రులతో ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్నీ కష్టాలేనని, ధాన్యం బోనస్‌పై రేవంత్‌రెడ్డివి అన్ని బోగస్ మాటలే చెప్పారు. నిరుద్యోగులపై రేవంత్‌రెడ్డి సర్కారు కక్షపూరితంగా ఉందని, కేసీఆర్ ప్రభుత్వంలో టెట్ దరఖాస్తుకు రూ.200 ఉంటే ఇప్పుడు రూ.2వేలు చేసి నిరుద్యోగులపై భారం మోపిందన్నారు. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తానని, ఇప్పటికీ ప్రకటించకుండా, ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. విద్యావంతులంతా పోరాడే పటిమ ఉన్న రాకేశ్‌రెడ్డికి అండగా నిలువాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి లక్ష్మీనర్సింహారావు, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు యాదగిరిరావు, సుధీర్‌కుమార్, మనోహర్ గౌడ్, సమ్మయ్య, వెంకన్న, వెంకట్రామయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాస్, వీరన్నయాదవ్, పటేల్‌నాయక్, భాస్కర్‌రావు, శ్రీను, గంగాదర్ యాదవ్, హరీశ్ యాదవ్, రామ్మూర్తియాదవ్, అనుదీప్, దయాకర్, వెంకటేశ్, భిక్షపతి, శంకర్ పాల్గొన్నారు.

జూన్ 3 నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

మహబూబాబాద్ రూరల్, మే 22 : జూన్ 3వ తేదీ నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష ఫీజు చెల్లించని వారు రూ. 50 అపరాధ ఫీజుతో పరీక్ష తేదీ రెండు రోజుల ముందుగా అయినా చెల్లించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు ఏసీజీఈ మందుల శ్రీ రాములును సంప్రదించాలని తెలిపారు.

పట్టభద్రుల సమావేశం విజయవంతం చేయాలి

నర్సింహులపేట, మే 22 : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోరుతూ గురువారం మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించే పట్టభద్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైదం దేవేందర్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పూటకో పార్టీ మారుతూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ రూ. కోట్లు సంపాదించాడని ఆరోపించారు. మరిపెడలోని భార్గవ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సమావేశానికి పట్టభద్రులు, బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన మహిళ

ఇనుగుర్తి, మే 22 : ఓ దళిత మహిళ తనకు న్యాయం చేయాలని బుధవారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన మున్నూరుకాపు కులస్తుడు స్థానికురాలైన దళిత మహిళను ప్రేమించి రహస్యంగా 2018లో కులాంతర వివా హం చేసుకున్నాడు. కొంత కాలానికి కుమారుడు జన్మించాడు. ఆతర్వాత తన కు గతంలోనే వివాహం అయ్యిందని ఆమెకు తెలిపాడు. అనంతరం మొదటి భార్య వద్ద ఉంటున్నాడు. ఈ విషయంపై గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడుకోగా బాధితురాలికి, కుమారుడికి పోషణ కోసం రూ. 14 లక్షలు ఇస్తానని బాండ్‌పేపర్ రాసిచ్చాడు. అదేరోజు రూ.2 లక్షలు ఇచ్చాడు. మళ్లీ వాయిదా ప్రకారం ఇవ్వాల్సిన రూ.12 లక్షలు అడగ్గా తనను, కుటుంబసభ్యులను కొట్టారు. డబ్బులు ఇచ్చే వాయిదా దాటి నెలలు గడుస్తున్నా ఇవ్వకపోవడంతో కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై పలుమార్లు కౌన్సెలింగ్ ఇచ్చినా డబ్బులు ఇవ్వలేదు. దీంతో బుధవారం రాష్ట్ర మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించింది. ఉన్నతాధికారులు స్పందించి తనకు, కుమారుడికి న్యాయం చేయాలని కోరింది.

మృతుడి కుటుంబానికి పరామర్శ..

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్

బయ్యారం, మే 22 : ఈతకు వెళ్లి చెరువులో పడి మృతిచెందిన బాలుడు జినక గౌతమ్ కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. మండల అధ్యక్షుడు ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరావు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ కూడా పరామర్శించారు. ఘటన జరిగిన వివరాలను తల్లిదండ్రులైన రేణుక, లక్ష్మీనారాయణను అడిగి తెలుసుకొని ఓదార్చారు. మండలాధ్యక్షుడు తాత గణేశ్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలను అందించాలి

కొత్తగూడ, మే 22: రైతులకు సకాలంలో నాణ్యమైన సబ్సిడీ విత్తనాలను అందించాలని, జూన్‌లోగా రైతు రుణమాఫీ అమలుచేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గౌని ఐల్లయ్య డి మాండ్ చేశారు. మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగుల కృష్ణ స్మారక భవనంలో ఏఐకేఎంఎస్ మండలాధ్యక్షుడు భూర్క బుచ్చిరాములు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ విత్తన ప్రణాళికను రూపొందిం చి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని కోరారు. నాయకులు యాదగిరి యుగేంధర్, లింగన్న, సోమన్న, నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బంది సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి

మహబూబాబాద్, మే 22 : ఆర్టీసీ బస్సుల్లో ప్రజలను గమ్యస్థానాలకు చేర్చే సిబ్బంది సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్‌లోని బస్తీ దవాఖాన ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి కళావతిబాయి ఆదేశాలతో ఆర్టీసీ బస్టాండ్‌లో కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్, ఆఫీస్‌స్టాఫ్‌కు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రయాణాల్లో బీజీగా ఉండే ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు ఆరోగ్య వి షయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. ఆరు నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవాలన్నారు. షుగరు, బీపీ ఉన్న ఉద్యోగులు తరుచూ సుందరయ్యనగర్‌లో ఉన్న బస్తీ దవాఖానలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. డిపోమేనేజర్ శివప్రసాద్, ఆరోగ్య విస్తరణాధికారి రామకృష్ణ, దవాఖాన సిబ్బంది సుమలత, ఆశ కార్యకర్త కోమలత పాల్గొన్నారు.

కూలీల హాజరు ప్రకారమే బిల్లులు చేయాలి

మహబూబాబాద్ రూరల్, మే 22 : ఉపాధి హామీలో కూలీల హాజరు ప్రకారమే బిల్లులు చేయాలని టీఏలను, ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఏపీడీ శాంతకుమారి ఆదేశించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బోడగుట్టతండా, నడివాడ, అమనగల్, మాధవాపురం, అయోధ్య, ముడుపుగల్‌లో ఈజీఎస్ పనులల సామాజిక తనిఖీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మాధవాపురంలో సెక్రటరీ కూలీలకు నూతన జాబ్‌కార్డ్‌లను అందించాలన్నారు. నడివాడ, బోడగుట్ట తండాలో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు నీటిసరఫరా చూసుకుని సంరక్షించాలన్నారు. ఎంపీడీవో రవికుమార్, ఏపీవో రమేశ్, ఎస్సార్పీలు, డీఆర్పీలు నరేశ్, శంకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★డయాలసిస్ టెక్నిషియన్స్, OT- టెక్నీషియన్స్, ఫార్మసీ బాయ్స్ మరియు GNM నర్సులు అనుభవం గలవారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm.
NTW-0383

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722

CHANGE OF NAME

★I, **GOGILKAR KALYANI** (Old Name) R/o H.No.12-3-67, Yellamma Bazar, Matwada, Warangal District-506 002. I have changed my Name as **AREMAN KALYANI** (New Name).
NTW-000

శుభవార్త

★18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గలవారు వెంటనే సంప్ర॥ సెల్: 90599 62194.
NTK-311374

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

విద్యుత్ షాక్‌తో పశువులు మృత్యువాత

- మన్నెగూడెంలో ఒకేచోట ఆరు ఆవులు, ఒక ఆంబోతు మృతి
- ఇతర చోట్ల నాలుగు పశువులు..

డోర్